అందుబాటులో ఉంటా.. సేవ చేస్తా

- ఓటర్లందరికీ కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్
- శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

ప్రకాశ్ గౌడ్‌ను సన్మానిస్తున్న జడ్పీటీసీ దంపతులు, మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి

బండ్లగూడ,డిసెంబర్ 5: ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదిరెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, దశరథ్, భూపాల్ రెడ్డి, సందీప్‌కుమార్, వెంకట్‌రెడ్డి, మహిళానేతలు లలిత, రాజ్యశ్రీ, కుమారి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ తన్విరాజు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 5 రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా నాలుగోసారి విజయం సాధించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్విరాజు దంపతులు, పార్టీ మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటమి ఎరుగని నాయకుడిగా వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించారన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నీరటి రాజుముదిరాజ్, వైస్ ఎంపీపీ నీలంనాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్‌నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్‌రావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సత్యనందం, నరేశ్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

నాలుగోసారి విజయం...

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5: రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంకూరి జయప్రకాశ్ అన్నారు. నియోజకవర్గంలో నాలుగోసారి భారీ మెజార్టీతో విజయం సాధించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను మంగళవారం స్థానికల నాయకులు, కార్యకర్తలతో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గద్దె సుధాకర్, సంకూరి శ్రీకాంత్, అంజి, పాము చంద్రశేఖర్, కిశోర్, రంగ రవి, అనుదీప్‌గౌడ్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే ధ్యేయం...

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5: ప్రజల్లో ఉంటూ వారికి సేవ చేయడమే ధ్యేయంగా పని చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా 4వ సారి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి శాలువాలు, పూలమాలలు, బొకేలతో సన్మానించారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యమన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంకూరి జయప్రకాశ్,తదితరులు

మైలార్‌దేవ్‌పల్లిలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సంక్షేమ సంఘాల సభ్యులు

బాలుడికి ఆర్థిక సహాయం

ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురైన బాలుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. 15 రోజుల క్రితం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్ మధుబన్ కాలనీకి చెందిన రోషన్, ప్రియాంకల కుమారుడు కృష్ణ ఆడుకుంటూ విద్యుత్ స్తంభాన్ని పట్టుకున్నాడు. కృష్ణ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే పడిపోయాడు. విషయం తెలుసుకున్న రామకృష్ణారెడ్డి అందరిని

కలుపుకొని రూ.1.05 లక్షలను సేకరించి మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

-మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5:

PUBLIC NOTICE

It is hereby informed that my client **Sri Katragadda Hari Babu,** S/o. K.Satyanarayana, Age: 46 years, Occupation: Service, R/o. Flat No. 102, Silpa Nest, Silpa Park, Kondapur, Hyderabad-500 084, T.S., Cell No. 9949777594, has entered into Agreement of Sale with Sri Mende Srisailam, S/o. Mende Ramulu, in respect of Part of Agricultural Land in Survey Nos. 137/ఆ, 138/ఆ3 admeasuring **20 Guntas** (Out of 1 Acre) in Ramanujapur (V), Shamshabad (M), R.R. District, Telangana State and paid a Substantial amount as advance in respect of sale consideration as such if any person/s is having any claim of right, title or interest in this behalf may approach within the period of Seven (07) days from the publication of this notice. Thereafter no claims will be entertained.

Sd/- **SYED FAHEEM,** Advocate
13-6-431/D/81, Rethi Bowli,
Ring Road, Hyderabad, T.S.,
Cell: 9397070110.

టాలెంట్ టెస్ట్ పుస్తకాలు అందజేత

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 5: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారని శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు. స్వామి వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి 125 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన స్ఫూర్తిని విద్యార్థులకు పరిచయం చేసేందుకు టాలెంట్ టెస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మేరకు మంగళశారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. వారు మాట్లాడుతూ 16న వివేకానంద టాలెంట్ టెస్ట్-2023ను నిర్వహిస్తున్నామన్నారు.

కాంగ్రెస్ శ్రేణులకు అండగా ఉంటా

మణికొండ, డిసెంబర్ 5: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓడిందన్న నిరుత్సాహం అక్కర్లేదని, ఇంటింటా ప్రభుత్వ పథకాలను అందించేందుకు ప్రతి కార్యకర్త నిరంతరం ప్రజల్లో ఉంటూ పనిచేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కస్తూరి నరేందర్ ముదిరాజ్ సూచించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్ చింత చెట్టు సమీపంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమేనని, అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ప్రజాసంక్షేమానికి తోడ్పాటునందించాలని సూచించారు. కాంగ్రెస్ శ్రేణులకు అండగా ఉంటానని తెలిపారు. నాయకులు మాజీ సర్పంచ్‌లు గండయ్య, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, హరి కృష్ణ,నరేశ్,కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, ముత్యాలు,కో-ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కస్తూరి నరేందర్ ముదిరాజ్

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని సన్మానిస్తున్న మహేందర్ యాదవ్

సైదాబాద్, డిసెంబర్ 5 : ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మంగళవారం అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ యాకుత్‌పురా నియోజకవర్గ నాయకులు మైల్‌కోల్ మహేందర్ కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మూడోసారి గెలుపొందడం పై సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని ఎవరూ ఊహించని విధంగా అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. దీంతోనే మరోసారి పట్టం కట్టారన్నారు. నియోజకవర్గ పరిధిలోని యాదవ సోదరులంతా సుధీర్ రెడ్డి గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ సెక్రటరీ మణిక్ ప్రభు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలను సత్కరిస్తున్న అఫ్జల్‌నగర్ కాలనీ ఎంఐఎం నాయకులు

మలక్‌పేట, డిసెంబర్ 5: మలక్‌పేట ఎమ్మెల్యేగా నాలుగోసారి విజయం సాధించిన ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలకు పాత మలక్‌పేట డివిజన్‌కు చెందిన పలువురు ఎంఐఎం నాయకులు, కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు. అఫ్జల్‌నగర్ కాలనీ ఎంఐఎం నాయకుడు సజ్జాద్ ఆధ్వర్యంలో మంగళవారం పంజేషాలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటువేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, వారి సమస్యలన్నింటిని పరిష్కరించి వారు కోరుకున్న విధంగా వసతులను కల్పించి మలక్‌పేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. పాత మలక్‌పేట డివిజన్ ప్రజలు ఎన్నికల్లో తన వెన్నంటి ఉండి తన గెలుపునకు ఎంతో సహకరించారని, వారి మేలును ఎప్పటికీ మరువనని తెలిపారు. అఫ్జల్‌నగర్ కాలనీ ఎంఐఎం నాయకులు సజ్జాద్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

చెక్కులు అందజేస్తున్న సహకార సంఘం చైర్మన్ సతీశ్

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 5 : రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని మల్కారం సహకార సంఘం చైర్మన్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్ తెలిపారు. మంగళవారం మండలంలోని మల్కారం సహకార సంఘం ఆధ్వర్యంలో 25 మంది సభ్యులకు రూ.53 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. సీఈవో సురేందర్ పాల్గొన్నారు.

కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ధూళిపాల రాజీనామా

మణికొండ, డిసెంబర్ 5: మణికొండ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల మణికొండ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు సీతారాం ధూళిపాల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని కార్యదర్శికి అందజేసినట్లు పేర్కొన్నారు.